


# దూషణ

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!**

**మూల వాక్యం: 1 పేతురు 2:23** ఆయన దూషింప బడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను

**I. యేసయ్య పై మోపబడిన నేరం:**

**మత్తయి 26:65** ప్రధానయాజకుడు తన వస్త్రము చింపుకొని--వీడు **దేవ దూషణ చేసెను**; మనకిక సాక్షులతో పని ఏమి? ఇదిగో ఈ దూషణ మీరిప్పుడు విన్నారు;

**II. సిలువలో యేసయ్య దూషించబడ్డాడు:**

**మత్తయి 27:40** దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టు వాడా, నిన్ను నీవే రక్షించుకొనుము; నీవు దేవుని కుమారుడవైతే సిలువ మీద నుండి దిగుమని చెప్పుచు **ఆయనను దూషించిరి.**

**III. సిలువలో దొంగ యేసయ్య ను దూషించుట:**

**లూకా 23:39** వ్రేలాడ వేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచు నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించు కొనుము, మమ్మును కూడ రక్షించుమని చెప్పెను.

**IV. దూషించు వారికి ప్రతి ఫలం:**

**i. యెహోవా నామమును దూషించు వారికి మరణ శిక్ష:**

**లేవి 24: 16** యెహోవా నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను; సర్వసమాజము రాళ్లతో అట్టి వానిని చావ గొట్టవలెను. పరదేశియేగాని స్వదేశియేగాని **యెహోవా నామమును దూషించిన యెడల వానికి మరణశిక్ష విధింపవలెను.**

**ii. యెహోవా ఆశీర్వదించిన వారిని దూషించిన వారికి శాపం:**

**ఆది 12:3** నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను; **నిన్ను దూషించువాని శపించెదను;** భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాముతో అనగా

**iii. తల్లిదండ్రుల దూషిస్తే మరణ శిక్ష:**

**లేవి 20:9** **ఎవడు తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను .** వాడు తన తండ్రినో తల్లినోదూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు.




**V. దేవుని పిల్లలు ఎలా ఉండాలి?**

**i. విశ్వాసి దూషణ విసర్జించాలి.**

ఎఫెసి 4:31 సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి.

**ii. దేవుని నామము దూషింపబడ కుండునట్లు విశ్వాసి తన యజమానుని ఘనపరచాలి:**

**1 తిమోతి 6:1** దేవుని నామమును ఆయన బోధయు దూషింపబడకుండునట్లు దాసత్వమను కాడి క్రింద ఉన్న వారందరును, తమ యజమానులు పూర్ణమైన ఘనతకు పాత్రులని యెంచ వలెను.

**iii. దేవుని వాక్యము దూషించ బడకుండునట్లు వృద్ధ, యౌవ్వన స్త్రీ లు భయభక్తులు కలిగి ఉండాలి:**

**తీతుకు 2:3,4** ఆలాగుననే వృద్ధస్త్రీలు కొండెకత్తెలును మిగుల మద్యపానాసక్తులునై యుండక, ప్రవర్తన యందు భయభక్తులుగలవారై యుండవలెననియు, దేవునివాక్యము దూషింపబడకుండునట్లు,యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించు వారును స్వస్థబుద్ధిగలవారును పవిత్రులును ఇంట ఉండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు మంచి ఉపదేశముచేయువారునై యుండవలెననియు బోధించుము.

***ప్రధాన దూత నోట దూషణ లేదు:***

**యూదా 1:9** అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే యొక్క శరీరమును గూర్చి తర్కించినప్పుడు, దూషించి తీర్పుతీర్చ తెగింపక ప్రభువు నిన్ను గద్దించును గాక అనెను.

**అంత్య దినములలో తెగుళ్ళు మన దేవుని వైపు తిరిగి మారు మనస్సు పొందవలసిన ప్రజలు అందుకు భిన్నంగా దేవుని నామమును దూషిస్తున్నారు.**

**ప్రకటన 16:9** కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి యీ తెగుళ్లమీద అధికారముగల దేవుని నామమును దూషించిరి గాని, ఆయనను మహిమ పరచునట్లు వారు మారుమనస్సు పొందినవారుకారు

***హెచ్చరిక:***

**మత్తయి 12:31** కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని **ఆత్మ విషయమైన దూషణకు పాప క్షమాపణ లేదు.**